

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

*ISO 9001:2015 Certified Service Organization* రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

ఆగష్టు నెల కాపీ

**నెలవారీ పత్రిక**



## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

మన సంస్థ యొక్క సోషల్ మీడియాని ఫాలో అవ్వండి

Vasavi Jagruti International


An.Vasavi Jagruti*VJF
Dr.తిరివీధి వేణుగోపాల్
Founder President



అడ్రస్ :
వాసవి జాగృతి ఇంటర్నేషనల్
17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

సంప్రదించవలసిన ఫోన్ నెం :
9298104 4599
9281144599

VASAVI JAGRUTI INTERNATIONAL
Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥ చింతల శ్రీనివాస్ **

# VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి బిడ్డలం అయిన మేము నిస్వార్థ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కుల, మత, ప్రాంత, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యాం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యై నమః

## ఏలూరు రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ నందు మోటివేషన్ సెమినార్‌ను ఏర్పాటు

**ది.01-08-2024** వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఏలూరులో గల రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ నందు విజేత అను మోటివేషన్ సెమినార్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సెమినార్ **7** పాటు గంటలు నిర్విరామముగా **800** మంది విద్యార్థినీ, విద్యార్థులతో జరిగి మంచి ఫీడ్‌బ్యాక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రైనర్‌గా ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు An.Vasavi Jagruti*VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారు ఈ సెమినార్‌ను నిర్వహించారు. కాలేజ్ యాజమాన్యం సెమినార్ ఇంత చక్కగా జరిగినందుకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నకు కృతజ్ఞతలు తెలుపి, ఫౌండర్ అధ్యక్షుల వారిని గౌరవంగా సత్కరించారు. అలాగే రాబోయే రోజుల్లో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఇలాంటి మరెన్నో సెమినార్‌లు నిర్వహించి విద్యార్థుల మంచి జీవితానికి దోహదపడాలని తెలియచేసారు.





## వాసవి జాగృతి సభ్యుల దాతృత్వంతో పేద ఆర్యవైశ్య కుటుంబానికి కుట్టుమిషన్ అందచేత

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో మేదరమెట్ల లోని పేద ఆర్యవైశ్య కుటుంబానికి వారి కుటుంబ పోషణ నిమిత్తం కుట్టుమిషన్‌ను వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యుల దాతృత్వంతో పేరకం వేణుగోపాల్ గారి సహకారంతో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు An.పేరకం సుబ్బారావు గారు, An.పత్తి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఒంగోలులో కుట్టుమిషన్‌ను అందచేయడం జరిగింది. ఈ కుట్టుమిషన్ ను తీసుకున్న కుంటుంబ సభ్యులు ఎంతో ఆనందంతో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములైన వాసవి జాగృతి ఇంటర్నేషనల్‌లో సభ్యులైన దాతలందరికి ఫౌండర్ అధ్యక్షులు An.Vasavi Jagruti*VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారు మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ An.నాగసూరి మురళీ మోహనరావు గారు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భముగా మన ఫౌండర్ అధ్యక్షుల వారు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ద్వారా మరెన్నో ఇలాంటి మంచి మంచి సేవా కార్యక్రమాలు మీ యొక్క సహకారంతో చేస్తామని తెలియచేసారు.



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నందు సభ్యత్వం పొందడానికి ప్రక్కన ఉన్న QR కోడ్ ద్వారా సభ్యత్వ రుసుము పంపి 9281044599 నెంబరుకు వాట్సప్ చేయండి. జీవితకాల సభ్యత్వాన్ని పొందండి.

## వాసవి జాగృతి VJF క్లబ్ భీమవరం వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







వాసవి జాగృతి VJF క్లబ్ భీమవరం వారు ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా స్థానిక స్కూల్ నందు జెండా వందనం జరిపి పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్స్ పంచిపెట్టడం జరిగింది. అక్కడ ఉన్న గాంధీజీ, పొట్టి శ్రీరాముల గార్ల విగ్రహాలకు పూలమాలలు వేయడం జరిగింది. ఈ సందర్భముగా అధ్యక్షుల వారు అక్కడి విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల సహకారంతో మన దేశానికి స్వేచ్ఛ వచ్చిందని మన దేశ పౌరులందరూ ఈ సందర్భముగా వారిని స్మరించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, కోశాధికారులు వాసవి జాగృతి క్లబ్ భీమవరం సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫౌండర్ మెంబర్స్ గా ముందుకు వచ్చిన వారిలో మరి కొందరు



An.అచ్యుత రామ సుబ్బారావు
An.నాగమణి
మార్కాపురం



An.కొల్లిపర పి.యస్.నాగేశ్వరరావు
An.అనసూయ
గుడ్లవల్లేరు



An.పొట్టా స్వప్న
శృంగవరపుకోట



An.వలివేటి వి.సత్యనారాయణ రావు
An.ప్రభావతి
ముతుకూరు

## వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి గుడినకు లక్ష రూపాయలు విరాళం

స్థానిక విజయవాడ, సత్యనారాయణపురం సీతన్నపేట లో వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ అమ్మవారి గుడినకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు మరియు జిల్లా క్యాబినెట్ సెక్రటరి An.అప్పన వెంకట సత్యసాయిబాబు, An.వెంకట మధుర వాణి గార్లు గుడి యొక్క అభివృద్ధినకు అక్షరాలా లక్ష రూపాయలు గుడి యాజమాన్యానికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు An.Vasavi Jagruti* VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారు, గౌరవ సలహాదారు An.తొండెపు హనుమంతరావు గారు, జిల్లా ఛార్టర్ గవర్నర్ An.ఆలమూరి అమర్‌నాథ్ గారు, జిల్లా కోశాధికారి An.వాకచర్ల ప్రశాంత్ గారు, డిప్యూటీ గవర్నర్ An.వనమా విశ్వేశ్వరరావు గారు, An.బాల కోటేశ్వరరావు గారు, వాసవి జాగృతి ఫౌండర్ క్లబ్ విజయవాడ అధ్యక్షులు An.వనమా కనకరత్నం, కార్యదర్శి An.వాకచర్ల చంద్రిక, కోశాధికారి An.మానేపల్లి సీతామహాలక్ష్మీ, An.గుడివాడ రామచంద్ర గుప్త, An.వరలక్ష్మీ కుమారి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.













## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీస్ నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ది. **15-08-2024** తేది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా ఏలూరు, ఇంద్రప్రస్థ ఆవరణలో ఉన్న వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీస్ నందు **78**వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సంస్థ ఫౌండర్ అధ్యక్షులు An.Vasavi Jagruti*VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారి చేతుల మీదుగా జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా ఫౌండర్ అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకురావడం కోసం ఎందరో మహానుభావులు నేలకొరిగి, బ్రిటీషర్లతో అలుపెరగని పోరాటంలో కనుమరుగయ్యారని, ఎన్నో ఏళ్ళ పోరాటం తర్వాత **1947** ఆగష్టు **15**న భారతదేశం **200** సంవత్సరాల బ్రిటీష్ వరుస పాలన నుండి విముక్తి పొందిందని, వాళ్ళ త్యాగాలే మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ An.Golden*VJF నాగసూరి మురళీ మోహనరావు, An.ఉప్పల నరసింహమూర్తి, An.దారా శ్రీనివాస్, ట్రైనర్ An.ఊటుకూరి కిరణ్‌కుమార్, An.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి ఆధ్వర్యంలో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా స్థానిక గుంటూరులో గల గవర్నమెంట్ హైస్కూల్ నందు జెండా వందనం జరిపి పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్స్ పంచిపెట్టడం జరిగింది. జాతి నాయకుల వేషధారణలతో విచ్చేసిన పిల్లలకు వాసవి జాగృతి క్లబ్ గర్తపురి తరపున వారిని సత్కరించారు. ఈ సందర్భముగా ఛార్టర్ గవర్నర్ An.రంగ రత్నశ్రీ గారు మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల గురించి కొనియాడారు. ఈ సందర్భముగా వారిని స్మరించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఐ.సి.సి An.రంగ చంద్రశేఖర్ గారు, క్లబ్ అధ్యక్షు, కార్యదర్శి, కోశాధికారులు వాసవి జాగృతి క్లబ్ గర్తపురి సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.











# తెనాలి, గుంటూరు లలో ఓరియంటేషన్‌లు ఏర్పాటు

జంధ్యాల పౌర్ణమి ఆదివారం నాడు వాసవి జాగృతి ఫౌండర్ అధ్యక్షులు An.Vasavi Jagruti*VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారు తెనాలి మరియు గుంటూరు నందు సంస్థ యొక్క విధివిధానాల గురించి స్థానిక నాయకుల సహాకారంతో ఓరియంటేషన్‌ను ఇవ్వడం జరిగిందని, వచ్చిన వారందరూ చాలా బాగా రిసీవ్ చేసుకున్నారని తెలిపారు. ఈ ఓరియంటేషన్ లో గుంటూరు వారు వాసవి జాగృతి గర్తపురి క్లబ్ గా ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లను అనౌంన్స్ చేశారని వారిని ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవి జాగృతి పిన్‌లతో అభినందించారు. త్వరలో గుంటూరు, తెనాలి ప్రాంతాలలో రెండు నూతన క్లబ్స్ ప్రమాణ స్వీకారాలు ఏర్పాటు చేస్తామని అక్కడి నాయకులు తెలిపారని తెలియచేస్తూ, అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భముగా ఛార్టర్ గవర్నర్‌గా An.రంగ రత్నశ్రీ గారికి, ఇన్‌ఛార్జ్‌గా An.రంగ చంద్ర గారికి, ఐ.సి.సి An.తుమ్మల సాయి గారికి మరియు క్లబ్ రావడానికి కృషి చేసిన వారందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, రాబోయే కాలంలో వాసవి జాగృతి క్లబ్ గర్తపురి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ An.నాగసూరి మురళీ మోహనరావు గారు తెలిపారు.







## గిద్దలూరు లో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి అవగాహన సదస్సు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు లో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. సంస్థ యొక్క విధివిధానాలు, ఆశయాలు తెలియచేయగా ఒక సభ్యులు ఫౌండర్ మెంబర్ గా లక్ష రూపాయలు డొనేషన్ అనౌన్స్ చేయడం జరిగింది. అదేవిధంగా అతిత్వరలోనే వాసవి జాగృతి క్లబ్ గిద్దలూరు ఏర్పాటు చేస్తామని హామి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా An.Vasavi Jagruti*VJF .Dr.తిరివీధి వేణుగోపాల్ గారు విచ్చేసారు.



## కంభం లో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి అవగాహన సదస్సు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని కంభం లో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. సంస్థ యొక్క విధివిధానాలు, ఆశయాలు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఒక సభ్యులు ఫౌండర్ మెంబర్ గా లక్ష రూపాయలు డొనేషన్ అనౌన్స్ చేయడం జరిగింది. అదేవిధంగా అక్టోబర్ 2వ తేదిన వాసవి జాగృతి క్లబ్ కంభం ఏర్పాటు చేస్తామని హామి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా An.Vasavi Jagruti*VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారు విచ్చేసారు.



## మార్కాపురం లో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి అవగాహన సదస్సు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని మార్కాపురం లో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. సంస్థ యొక్క విధివిధానాలు, ఆశయాలు తెలియచేయగా ఒక సభ్యులు ఫౌండర్ మెంబర్ గా లక్ష రూపాయలు డొనేషన్ అనౌన్స్ చేయడం జరిగింది. అదేవిధంగా అతిత్వరలోనే వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం ఏర్పాటు చేస్తామని అక్కడి నాయకులు హామి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా An.Vasavi Jagruti*VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారు విచ్చేసారు.



## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఛార్టర్ గవర్నర్ ఆధ్వర్యంలో జెండా వందనం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కృష్ణా జిల్లా ఛార్టర్ గవర్నర్ అయిన An.ఆలమూరి అమర్‌నాథ్ దంపతులు ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా జెండా వందనం కార్యక్రమమాన్ని నిర్వహించారు.



## వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో విజేత సెమినార్ ఏర్పాటు



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారి సహకారంతో కైట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ లో 7 గంటల పాటు 450 మంది విద్యార్థులతో విజేత అను మోటివేషన్ సెమినార్‌ను నిర్వహించడం జరిగింది. ఈ క్లాస్‌నకు విచ్చేసిన విద్యార్థులు చాలా మంచి ఫీడ్‌బాక్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రైనర్‌గా ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు An.Vasavi Jagruti*VJF Dr.తిరివీధి వేణుగోపాల్ గారు ఈ సెమినార్‌ను నిర్వహించారు. కైట్స్ కాలేజ్ వారు విజయవంతంగా ఈ సెమినార్ జరిగినందుకు వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారికి అభినందనలు. అలాగే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఐ.సి.సి ఆఫీసర్ An.నారాయణం తులసి స్వప్న గారికి అభినందనలు తెలిపారు.





## వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో జెండా వందనం

వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భముగా స్థానిక జంగారెడ్డిగూడెం, ఆర్యవైశ్య కళ్యాణ మండపం వీధిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ గుడి నందు గల గవర్నమెంట్ స్కూల్ నందు జెండా వందనం జరిపి పిల్లలకు చాక్లెట్లు, బిస్కెట్స్ పంచిపెట్టడం జరిగింది. జాతి నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం సభ్యులు, స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యే, శ్రీ మాత్రే నమోనమ:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాధ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.

భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలె వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్దేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గునట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన

నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్ధించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్టి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందడానికి దశరథ మహారాజు పుత్రకామేష్టి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్టి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందుతున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక

పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరాచార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్షత్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అందచందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.

కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిధ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధులు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనదానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన

భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజుగారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై, వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో పాటు అగ్నిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనంతో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది. అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్థం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.

వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మీ

## సర్వేజనా సుఖినో భవంతు